పురుషులకు ప్రత్యేకం




# ప్రేమ చిహ్నం

కొడిమెల శ్రీరామమూర్తి

నిద్రిస్తున్న దేవకన్యలా ఉంది ముంతాజ్ మహల్. అప్పటికామె మరణించి చాలాసేపైంది. అయినప్పటికీ ఆమె వన్నె తరగలేదు. వికసించిన గులాబీ వంటి కోమలమైన, అందమైన ముంతాజ్ ముఖారవిందం ఇంకా వెలుగులను విరజిమ్ముతూనే ఉంది. ఆమెది చూపరులను మంత్రముగ్ధులను చేసే సౌందర్యం!

షాజహాన్ చక్రవర్తి కళ్లనుంచి జల జల కన్నీరు కురుస్తోంది. ఆయన గుండెలు తల్లడిల్లేలా రోదిస్తున్నాడు. ఆసమయంలో తాను చక్రవర్తిననే విషయాన్ని కూడా మరిచిపోయాడు. తన అరచేతుల్లోకి పద్మంలా వున్న ముంతాజ్ మహల్ ముఖాన్ని తీసుకొని తనివిదీరా చూస్తున్నాడు. నునుపైన ఆమె చెక్కిళ్లను పట్టుకొని అటూ ఇటూ ఆమె శిరస్సును కదుపుతున్నాడు. మధ్య మధ్య దుఃఖాన్ని ఆపుకోలేక, బాధకు తట్టుకోలేక–

"నా సింహాసనాన్ని తీసుకుపొండి! నా రాజ్యాన్ని తీసుకుపోండి! నా ముంతాజ్ నాకు లేనప్పుడు, ఇవన్నీ ఉండి ఏమి లాభం?" అంటూ బిగ్గరగాకేకలు వేస్తున్నాడు. ఆ సమయంలో విషాద వదనాలతో అక్కడవున్న మంత్రులు, సామంతులు, ఉన్నతోద్యోగులు, ప్రజలు నిస్సహాయులై చక్రవర్తి వంక చూస్తూ కూర్చున్నారు. వాళ్లలో కొందరు అతి కష్టం మీద దుఃఖాన్ని ఆపుకొంటున్నారు. మరి కొందరు దుఃఖాన్ని దిగమ్రింగలేక కన్నీరు మున్నీరుగా రాలుస్తున్నారు. ఎవ్వరికీ తమ ప్రభువును ఏ విధంగా ఓదార్చాలో తెలియడం లేదు.

అకస్మాత్తుగా చక్రవర్తి దుఃఖంఆగింది. కొద్దిసేపు ఏదో ఆలోచించాడు. ఆయనలో ఏదో ఆశ చిగురించింది. గోరింటాకుతో ఎర్రగా పండి లతలూ, పువ్వులతో సొగసు లీనుతూ అతి సుకుమారంగా, లేత తమలపాకులవలే వున్న ముంతాజ్ చేతులను తన చేతుల్లోకి ప్రేమగా తీసుకొన్నాడు షాజహాన్. కంపిస్తున్న స్వరంతో ఆయన అన్నాడు.

"నువ్వు లేనిదే నా జీవితానికి అర్థం లేదు. నీ మధుర స్మృతులు నా హృదయంలో ఎప్పటికీ అలా ఉండిపోతాయి. నీ జ్ఞాపకార్థం నేనొక అపురూపమైన కట్టడాన్ని కట్టిస్తాను. ఎటువంటి భవనం అది? ఇదివరలో ఎవ్వరూ కట్టించనటువంటి భవనం అది! ఎన్నడూ ఏ ప్రియుడూ తన ప్రియురాలి జ్ఞాపకార్థం కట్టించి ఉండని అతి సుందరమైన భవనం అది! ఆ మహత్తరమైన భవంతిని నిర్మించడానికి నా శక్తియుక్తులన్నిటినీ వినియోగిస్తాను. ఎంత విలువైన సంపదనైనా వెచ్చిస్తాను! ఈ ప్రపంచంలో గల గొప్ప కళాకారులను, ప్రముఖ శిల్పులనూ భవననిర్మాణానికి నియోగిస్తాను! ముంతాజ్! నేను నిర్మించబోయే భవనం, సౌందర్యానికి ప్రతీకగా నిలిచిపోతుంది!"

రోజులు గడిచాయి... తాను తలపెట్టిన భవనానికి తగిన నమూనాల కోసం చక్రవర్తి ఓ ప్రకటన చేశాడు. తనకు నచ్చిన నమూనాను అందజేసిన చిత్రకారునికి గానీ, శిల్పి కి గానీ అతి విలువైన బహుమతులు అనేకం ఇవ్వగలనని ఆయన ఆ ప్రకటనలో తెలియజేశాడు. వందలాది చిత్రకారులూ శిల్పులూ రోజూ షాజహాన్‌ను దర్శిస్తున్నారు తమ నమూనాలతో. చక్రవర్తి అతి నిశితంగా ఆ నమూనాలను, చిత్రాలను పరిశీలించసాగాడు. ఆయన వాటిని గురించి అనేక ప్రశ్నలు వేసి, వారి నుంచి ఎంతో సమాచారం తెలుసుకొన్నాడు.

ఎన్ని చిత్రాలను, నమూనాలను చూసినా, వాటిలో ఒక్కటి కూడా షాజహాన్‌కు నచ్చలేదు. మనస్సును ఆకర్షించలేదు. చూడగానే మహత్తరంగా ఉందనిపించాలి. వింత వింత అనుభూతితో హృదయం పొంగిపరవశించాలి. అటువంటి నమూనా కోసం ఎదురుచూస్తున్నాడు చక్రవర్తి. మరి కొన్ని రోజులు గడిచాయి.... తనకు నచ్చిన నమూనా దొరుకుతుందనే ఆశ క్రమేపీ షాజహాన్‌లో అంతరించిపోతోంది. ఆయనలో నిరాశ చోటు చేసుకొంటోంది. నగరంలోని మహామహులైన చిత్రకారులు పూనుకొన్నప్పటికీ చక్రవర్తిని మెప్పించలేకపోయారు!

ఒక రోజు సాయంత్రం పూట షాజహాన్ తన భవంతి బాల్కనీలో నిలబడి ఏదో ఆలోచిస్తూ ప్రకృతిని చూస్తూ నిలబడ్డాడు. ఆ సమయంలో ఆయన అంగరక్షకుడు అక్కడకు వచ్చాడు. వినయంగా తలవంచి–

"షాహెన్ షా! ఒక మంచి నమూనా తన వద్ద వుందని ఒక వ్యక్తి వచ్చాడు. తమ సెలవైతే అతణ్ణి మీ వద్దకు తీసుకువస్తాను" అన్నాడు.

కొద్దిసేపు షాజహాన్ మౌనంగా ఉన్నాడు. ఇప్పటికే తాను వందల కొద్దీ నమూనాలను చూసి ఉన్నాడు. ఒక్కటీ నచ్చలేదు. నిరాశా, నిస్పృహతో పాటు ఆయనకు చిరాకుగా కూడా ఉంది. ఇప్పుడెవరో కొత్త నమూనా చూపుతానని వచ్చాడు. నిజానికి షాజహాన్ కు ఆ నమూనా చూడాలన్న ఆసక్తి లేదు. అయినప్పటికీ తాను విసుగుదలను ఆవలకు నెట్టి ప్రతీ నమూనాను చూడవలసిందే. చూడగా చూడగా ఏదో ఒక నమూనా తనకు నచ్చకపోదు.

"అతణ్ని లోపలకు పంపించు" చక్రవర్తి హుకుం

## ఆంధ్ర విశ్వ విద్యాలయం నుంచి తొలి జియోసైంటిస్ట్ డా.పద్మావతి

అనేకరంగాలలో యువతులు ముందడుగు వేసి రాణిస్తున్నారు. ఇతర ప్రాంతాలకు చెందిన వనితలతో పోలిస్తే తెలుగు వనితలు గణనీయమైన విజయాలు సాధిస్తున్నారు. అలా విజయం సాధించిన తెలుగు వనితలలో విజ్ఞాన శాస్త్ర రంగంలో అగ్రభాగంలో నిలుస్తున్న వనిత కుమారి యం.వి.యల్.పద్మావతి.



తెనాలిలో డిగ్రీ చదువు పూర్తి చేసిన కుమారి పద్మావతి ఆంధ్రవిశ్వ విద్యాలయం నుంచి 1984-87 లో యం.స్.సి(టెక్) అప్లైయిడ్ జియోలజీ పూర్తిచేశారు. యం.యస్.సి విద్యార్థినిగా పశ్చిమ గోదావరిజిల్లాలో కొన్ని ప్రాంతాలలో 'జియొలాజికల్ మ్యాపింగ్' శిబిరాలలో పాల్గొన్నారు. బైల దిల్లలో ఇనుము ముడిఖనిజము గురించి పరిశోధనలు జరిపారు. యు.జి.సి, బ్యాంగ్‌కాక్‌లోని AGID ఆర్థిక సహాయంతో ఆంధ్ర విశ్వ విద్యాలయంలో పద్మావతి విస్తృత పరిశోధనా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ పరిశోధనలలో 'క్రోమైట్' గురించి ఎన్నో విషయాలు పద్మావతి వెలుగులోకి తీసుకువచ్చారు.

పశ్చిమ గోదావరి జిల్లాలోని పాపికొండల ప్రాంతంలో వున్న టేకూరు గ్రామంలో భూగర్భ విశేషాల గురించి పద్మావతి పరిశోధించారు. క్రోమైట్, ఇనుము గ్రూప్‌కి చెందిన ఖనిజాలతోనూ, కాపర్ సల్ఫైడ్‌లతోనూ, ప్లాటినమ్ గ్రూప్‌కి చెందిన ఖనిజాలతోనూ సంబంధం కలిగి వుంటుందని ఈ పరిశోధనలలో వెల్లడయింది.

టేకూరులోని క్రోమైట్ నిక్షేపాలు, బుష్‌వెల్డ్, స్టిల్‌వాటర్, గ్రేట్‌డైక్, న్యూకాలిడోనియా, మాస్కాక్స్‌లలోని ప్రపంచ ప్రసిద్ధ క్రోమైట్ నిక్షేపాలతో సరిపోల్చదగినవని రుజువవడంతో పద్మావతిపరిశోధనలకి ఎంతో విలువ లభించింది.

ఇతర ఖనిజాల గురించి పద్మావతి జరిపిన పరిశోధనలు కృషి విస్తృత రీతిలో కొనసాగితే మనదేశానికి ఎంతో విదేశీ మారకద్రవ్యం మిగిలే అవకాశాలువుంటాయని భావిస్తున్నారు.

"ORE PETROLOGY OF CHROMITE AND ASSOCIATED PYROXENITES OF TEKURU, PENNISULARINDIA" అనే అంశం మీద డా. సి. కాశీపతి పర్యవేక్షణలో థీసిస్ సమర్పించి పి.హెచ్.డి స్వీకరించిన పద్మావతి ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి మొట్టమొదటి మహిళా జియో సైంటిస్ట్‌గా గౌరవం అందుకున్నారు.

ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ పత్రికలలో పద్మావతి పరిశోధనా వ్యాసాలు ప్రచురించబడ్డాయి. భూగర్భ శాస్త్రంలో యింకా విస్తృత పరిశోధనలు చేయాలని నిర్ణయించుకున్న డా. పద్మావతి ఆ రంగంలో పరిశోధనలు చేయాలనుకునే వనితలకు ఆదర్శంగా నిలుస్తారు.

---

జారీ చేశాడు.

కొద్ది సేపట్లో షాజహాన్ సమక్షంలోకి సన్నగా, పొడుగ్గా వున్న ఒక వ్యక్తి వచ్చి వినయంగా నమస్కరించి నిలబడ్డాడు. అతని చేతిలో చుట్టగా చుట్టబడ్డ ఓ వస్త్రం ఉంది. అది గరుగ్గా వున్న గుడ్డ. దుమ్ము పట్టి ఉంది. చక్రవర్తి ఆజ్ఞకోసం ఎదురు చూస్తూ అతను నిలబడ్డాడు.

"చిత్ర కారుడు నువ్వేనా? నీ చేతిలో వున్నది నమూనా అనుకుంటాను" అన్నాడు షాజహాన్.

"అవును జహాపనా! తమ ఆజ్ఞ అయితే నమూనాను తమకు చూపుతాను." చిత్ర కారుడు అన్నాడు.

"నీ పేరేమిటి?"

"ఉస్తాద్ ఇస్సా ప్రభూ నా పేరు" అని చెప్పాడు చిత్రకారుడు.

"ఇక నీ నమూనాను చూపించు" చక్రవర్తి ఆజ్ఞ ఇచ్చాడు.

ఇస్సా తనచేతిలోని గుడ్డచుట్టను వూడ తీశాడు. దాంట్లో మరొక వస్త్రంలో చుట్టబడిన చుట్టఉంది. అది సిల్కు వస్త్రం. ఎక్కడా మాయకుండా ఉంది. చిత్రకారుడు దాన్ని తెరిచి, షాజహాన్‌కు అందజేశాడు. చక్రవర్తి ఆ నమూనా వంక చూశాడు. ఆయన కళ్లు ఆనందంతో మెరిశాయి. పట్టరాని సంతోషంతో చక్రవర్తి తనువు పులకరించింది. ఇటువంటి నమూనా కోసమే తాను ఎదురు చూస్తున్నాడు. చాలా సేపు షాజహాన్ ఆ సిల్కు వస్త్రంపై గల చిత్రాన్ని చూశాడు. అందులో ఆయనకు ఒక్కదోషంకూడా కనిపించలేదు. తన ప్రియమైన ముంతాజ్ మహల్ స్మృతికి తాను నిర్మించనున్న భవంతికి, ఈ నమూనా తిరుగు లేనిది! సాటిలేనిది!

చక్రవర్తి చిరునవ్వుతో చిత్రకారుని వంక చూశాడు.

"ఇస్సా! నీ నమూనా అందంగా ఉంది!" అంటూ ప్రశంసించాడు.

"ప్రభూ! ఇది నాకు అల్లా ఇచ్చిన కానుక! నా దుఃఖాన్ని మరిచి పోవడానికి అల్లా నాకిచ్చిన బహుమతి ఇది. నాకు చాలా అందగత్తె అయిన భార్య ఉండేది. మేము పరస్పరం ఎంతగానో ప్రేమించుకొన్నాం. ఆమె నా పంచప్రాణాలు! అటువంటి నా భార్యమరణించింది. నాకీ లోకమంతా శూన్యమైపోయింది. అంతులేని దుఃఖం నన్ను కృంగదీసింది. కొంతకాలం గడిచాక, నా భార్య జ్ఞాపకార్థం ఒక అద్భుతమైన భవనాన్ని కట్టాలన్న తలంపు నాలో కలిగింది. మా అమోఘ మైన ప్రేమకు అద్భుతమైన చిహ్నంగావుండాలి ఆ భవనం! నేను చాలా రోజులు కష్టపడి చివరికి ఈ నమూనాను రూపొందించాను. అయితే ఈ నమూనా ఆధారంగా భవనాన్ని నిర్మించడానికి నా వద్ద ధనం లేదు. ప్రభూ! మీరు మీ అర్థాంగి ముంతాజ్‌మహల్ బీగంను మీ ప్రాణంతో సమానంగా ప్రేమించారు. ఆమె జ్ఞాపకార్థం అంతులేని ధనాన్ని వెచ్చించి ఓ భవంతిని నిర్మించాలనుకొంటున్నారు. ఆ ధనంతో, ఈ నమూనా ప్రకారం భవనాన్ని నిర్మించండి జహాపనా! నేను ఎంతో శ్రమపడి రూపకల్పన చేసిన ఈ నమూనా ఒక అద్భుతమైన భవనంగా రూపొందిన నాడు నాలోని బాధా, దుఃఖం సమసిపోతాయి!" అన్నాడు ఆ చిత్ర కారుడు ఉద్వేగంతో.

షాజహాన్ ఆ చిత్రకారుని వద్దకు వెళ్లాడు. గంభీరంగా అతని మొహంలోకి చూశాడు. ఆప్యాయంగా అతని భుజాన్ని తట్టాడు. "ఇస్సా! నీ నమూనాను, నేను నిర్మించబోయే భవన నిర్మాణానికి ఎన్నుకొన్నాను. నాకు కావలసిన నమూనాను నువ్వు అందించావు. నీకు నా అభినందనలు. ఈ నమూనాతో నువ్వు నాకొక చెక్క నమూనాచేసి ఇవ్వాలి. అందుకు నీకు ఎంత వ్యవధి కావాలి?"

"చిత్తం ప్రభూ! దయ చేసి నాకు ఓ వారం రోజులు వ్యవధి ఇప్పించండి." చిత్రకారుడు అన్నాడు.

"ఇస్సా! నువ్వు ఆ చెక్క నమూనాను నాకు అందచెయ్యగానే నేను భవన నిర్మాణాన్ని ప్రారంభింప జేస్తాను. నీ నమూనా నా దుఃఖాన్ని కొంత వరకూ ఉపశమింపజేసింది." చాలా కాలం పిమ్మట షాజహాన్ వదనంలో చిరునవ్వు విరిసింది.